తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక




హైదరాబాద్ గురువారం 23 - 07 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 6

# మోత్కూరుకు మంత్రి వెంకట్ రెడ్డి రాక

## ❖ మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి



**ప్రజావారధి/మోత్కూరు**
రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుక్రవారం మోత్కూరు మండలంలో పర్యటించనున్నారని కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఎలుగు పార్వతమ్మయాదయ్య కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారిని పరామర్శిస్తారన్నారు. అనంతరం మోత్కూరు నుంచి రాజన్నగూడెం వరకు నిలిచిపోయిన రోడ్డు విస్తరణ పనులను ఆర్అండ్బీ శాఖ అధికారులతో కలిసి పరిశీలించి బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించనున్నట్టు చెప్పారు. మోత్కూరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు డెవలప్మెంట్ పనులతో పాటు ఇతర అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ఉదయం 11 గంటలకు మోత్కూరు వస్తారని, మంత్రి వెంకట్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న ఆయన వెంట ఉన్నారు.